ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
బుధవారం 13 నవంబరు 2024 www.prajaasawaramdaily.com 4 pm

# రైతులను ఉసిగొల్పింది బీఆర్ఎస్సే

**సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి ఆరోపణలు**



లగచర్ల : లగచర్ల గ్రామస్తులతో సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు గ్రామస్తుల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉసిగొల్పి దాడులకు పాల్పడింది బీఆర్ఎస్ వారేనని విమర్శించారు. భూములిచ్చేందుకు రైతులు సుముఖంగానే ఉన్నారని తిరుపతిరెడ్డి అన్నారు.

# మరో నలుగురు అరెస్టు

**సురేశ్ సోదరుడితో సహా ముగ్గురు**
**వారిని వైద్యపరీక్షల నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు**



హైదరాబాద్ : వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ ఏర్పాటుకు స్థల సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్, తహశీల్దార్ పైవ జరిగిన దాడి ఘటనపై పోలీసుల రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగు చూశాయి. ఈ దాడి నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ తప్పించుకున్నారు. కలెక్టర్, అధికారుల కార్లను రైతులు ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు 46 మందిని నిందితులుగా రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. భోగమోని సురేష్ ఏ1గా, ఈ ఘటనలో మంగళవారం 16 మందిని అరెస్టు చేసినట్లు రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. గ్రామస్తులు దాడి చేయడంతో కలెక్టర్, అధికారులు, పోలీసులకు గాయాలు కావాడంతో దాడి, హత్యాయత్నంపై దర్యాప్తు కొనసాగుతోందని, ప్రధాన నిందితుడు సరేష్ సోదరుడితో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను నలుగురిని వైద్య పరీక్షల కోసం పరిగి సర్కార్ దవాఖానకు తరలించారు.

# కాకా కుటుంబానికి మంత్రి పదవి!

**సీఎం ఇస్తామని హామీ**
**ఎమ్మెల్యే వివేక్ కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్ : కాకా కుటుంబంలో ఒకరికి మంత్రి పదవి ఇస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. నాకు మాలల అభివృద్ధి, హక్కులు ముఖ్యమంత్రి పదవి కాదని అన్నారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న భారీ బహిరంగ సభకు మాలలు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. మాలల ఐక్యతను చాటుకోవాలని వివేక్ తెలిపారు.

# భుజంగరావు బెయిల్ రద్దు

**రేపు సాయంత్రం 4 గంటలకు లొంగిపోవాలని నాంపల్లి కోర్టు ఆదేశం**
**గతంలో అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు బెయిల్ ను నాంపల్లి కోర్టు రద్దు చేసింది. అనారోగ్యంతో మధ్యంతర బెయిల్ పొందారు. రేపు సాయంత్రం 4 గంటల్లోపు జైలుకు తిరిగి వెళ్లాలని భుజంగరావుకు కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాంపింగ్ కేసులో ఏ2గా ఆయన ఉన్నారు. ఈ ఏడాది ఆగస్టు 19 మధ్యంతర బెయిల్ ఇచ్చింది. తర్వాత పొడిగిస్తూ వచ్చింది. గత నెల రెగ్యులర్ బెయిల్ కోసం పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించింది. మార్చి 23న ఆయన అరెస్టయ్యారు. ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు అమెరికాలో ఉన్నారు. ఆయన కోసం ఈ మధ్య రెడ్ కార్నర్ నోటీసులు సైతం జారీ చేశారు.

# త్వరలో తేల్చుతాం

**లగచర్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**గులాబీ ముసుగు వేసుకొని దౌర్జన్యం**
**మంచి చేద్దామంటే బద్నాంకు యత్నం**



హైదరాబాద్ : వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై లగచర్లలో జరిగిన దాడి ఘటన వెనుక ఎవరు ఉన్నారో గుర్తించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇలాంటి ఘటనల ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ దాడి ఘటనకు సంబంధించి నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామన్నారు. రైతుల పేరుతో కొంతమంది గులాబీ ముసుగు వేసుకొని దౌర్జన్యానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారో బయటకు రావాల్సి ఉందన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నది ఎవరో త్వరలో తేల్చుతామన్నారు. ప్రజలకు మంచి చేద్దామని తాము భావిస్తే బద్నాం చేయాలనుకోవడం దారుణమన్నారు.

# చంపి పొలంలో పూడ్చాడు

**ప్రియురాలిని హత్యచేసిన ప్రియుడు**
**కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు**
**పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వాస్తవాలు**
**భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా మాచినేనిపేట తండాలో ఘటన**



భద్రాద్రి కొత్తగూడెం: యువతి దారుణ హత్యకు గురైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండాలో దారుణం జరిగింది. స్వాతిని ఆమె ప్రియుడు వీరభద్రం అతి కిరాతకంగా చంపి గ్రామ సమీపంలోని పత్తి పొలంలో పాతిపెట్టాడు. మూడు రోజుల తర్వాత హత్య ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. మణుగూరు మండలం తోగ్గుడేనికి చెందిన స్వాతి(32) ఆరేళ్లుగా వీరభద్రంతో సహజీవనం చేస్తూ మాచినేనిపేట తండాలోనే ఉంటోంది. భద్రం భార్యతో పాటు స్వాతి కూడా ఒకే ఇంట్లో ఉంటున్నారు. కుటుంబ తగాదాలు, ఆర్థిక లావాదేవీలతో పాటు పలు కేసుల్లో భద్రం నిందితుడిగా ఉన్నాడు. కొంకాలంగా భద్రం, స్వాతిల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రియురాలి అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న భద్రం.. ఈనెల 9న తన ఇంట్లోనే స్వాతిని దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని సమీపంలోని తన పత్తి పొలంలో పాతిపెట్టాడు. కొత్తగూడెం డీఎస్పీ, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు.. మృతదేహాన్ని వెలికి తీసే చర్యలు చేపట్టారు.